మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం | 31 | మార్చి | 2026 | పేజీలు 7 | www.manamepaper.com






# పాత బిల్లులకు ఆమోదం!

## సమస్యలపై నామ మాత్రంగా చర్చ

నోరు విప్పని కొందరు సభ్యులు

అభివృద్ధి నిధులపై ఊసే లేదు

ఆ నాడుపట్టణ ప్రగతి 46 లక్షల ప్రత్యేక నిధులు

తొలి పాలకవర్గ సమావేశం

అధికారులకు సలహాలు సూచనలను ఇచ్చిన కొంత మంది సభ్యులు



సూర్యాపేట మార్చి 30 (మనం ప్రతినిధి) కాంగ్రెస్ వ్యూహం ఫలించిందా సోమవారం జరిగిన సూర్యాపేట మున్సిపల్ పాలకవర్గ తొలి సమావేశంలో అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఎవరు అభివృద్ధినిధుల విషయమై నోరు మెదపుపోవడం ఒక యువ నేత సూచన మేరకు పాలకవర్గ

- మిగతా 2లో..



# సెన్సస్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

డైరెక్టర్ భారతి హోళికేరి

వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరైన కలెక్టర్ తేజస్ నందలాల్

సూర్యాపేట మార్చి 30 (మనం ప్రతినిధి) దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సెన్సస్ 2027 కార్యక్రమం సన్నాహకాలకు సంబంధించి డైరెక్టర్ భారతి హోళికేరి సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో సెన్సస్ ప్రక్రియను

- మిగతా 2లో..

# ఘనంగా రామాలయంలో రథోత్సవం



ప్రారంభించిన జిల్లా కలెక్టర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

తిలకించిన పట్టణ ప్రజలు, భక్తులు

శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం రాత్రి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ లు దేవాలయంలో సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు.

నల్గొండ – మార్చి 30( మనం ప్రతినిధి) : రథోత్సవం దేవాలయం నుంచి రామగిరి మీదుగా పట్టణంలోని పలు పురవీధులకుండా కొనసాగింది.శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అనంతరం నిర్వహించిన రథోత్సవాన్ని తిలకించడానికి పట్టణ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి భాజా భజంత్రీలు,చిరుత భజనలతోపాటు కోలాటంతో మహిళలు నిర్వహించిన కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.చిన్నారులు వేసిన వేషధారణ,వారి ఆటపాటలు పలువురిని ఆకర్షించుకున్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక డివిజన్ కార్పొరేటర్ యామ కవితా దయాకర్, గుమ్ముల జానకి మోహన్ రెడ్డి, అబ్బ గోని కవిత రమేష్ గౌడ్,రేగట్టే లింగస్వామి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# సెన్సస్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

సమర్ధవంతంగా అమలు చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు, ప్రణాళికలు, సాంకేతిక అంశాలపై సమగ్రంగా వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు, సిబ్బంది శిక్షణ, డేటా సేకరణ విధానాలు వంటి అంశాలపై కలెక్టర్లకు సూచనలు అందించారు. సెన్సస్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయడం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని డైరెక్టర్ ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్ పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ఆశ వర్కర్ల నిరసన

పాలకీడు మార్చి 30 మనం న్యూస్ : మండల కేంద్రంలో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వద్ద ఆశ వర్కర్లు నల్ల రిబ్బన్లు ధరించి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా తమకు జీతాలు అందడం లేదని అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నికర వేతనం నెలకు 18 వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు స్వప్న, తులసి, యశోద, మంజుల, జ్యోతి ,ధనలక్ష్మి, బుడిగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# బగ్గుమన్న పాత కక్షలు.. కర్రలతో ఇరువర్గాల దాడి

కోదాడ, మార్చి 30(మనం న్యూస్): మండల పరిధిలోని అడ్లూరు పునరావాస కేంద్రంలో జరిగిన గ్రామసభలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి గత గ్రామసభలో చర్చించుకున్న విషయాల పురోగతిపై సమావేశం ఏర్పాటు చేశారు. సర్పంచ్ గువ్వల శిరీష అధ్యక్షుతన జరిగిన సమావేశంలో గ్రామంలోని పలు అంశాలపై చర్చిస్తుండగా వాగ్వాదం చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో ఉపసర్పంచ్ తన అనుమతి లేకుండా నిధులు ఎలా విత్ డ్రా చేస్తారని ఆరోపించారు. సర్పంచ్, ఉప సర్పంచ్ జాయింట్ చెక్ పవర్ అంశం, గ్రామంలోని దేవాలయ నిర్మాణం, ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన అంశాలపై ఇరు వర్గాలకు తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాలు కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఇరువర్గాలను అదుపు చేసి చదరగొట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# పాత బిల్లులకు ఆమోదం!

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ సభ్యులు తూచా తప్పకుండా పాటించడం గమనార్ధం అభివృద్ధినిధుల విషయమై స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి సహకారంతో పేట మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ప్రయత్నాలు చేద్దామని ఆ నేత అధికార పార్టీ పాలకవర్గ సభ్యులకు చెప్పినట్లు తెలుస్తుంది దీంతో తొలి సమావేశంలో అభివృద్ధి నిధులపై చర్చ జరగలేదని బహిరంగ రహస్యం. దీంతోపాటు ప్రతిపక్ష బిఆర్ఎస్ కౌన్సిల్ సభ్యులు కూడా మౌలిక సదుపాయాలు త్రాగునీటి సమస్య పరిష్కారం పాలకవర్గ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారే తప్ప.. అభివృద్ధినిధుల కేటాయింపుపై చర్చ చేయలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పాలకవర్గ సమావేశంలో అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లతో పాటు స్వతంత్ర సభ్యులు కూడా అభివృద్ధినిధులపై కిక్కులు మనకు పోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.... దీనికి ప్రధాన కారణం ఈసారి మున్సిపల్ పాలకవర్గానికి 60 శాతం పైగా నూతన సభ్యులు ఎన్నిక కావడం ఒక కారణంగా తెలుస్తుంది.. అయితే పూర్తి స్థాయిలో చర్చ ఒకరిద్దరు సభ్యులు మాత్రమే సమస్యలను సమావేశ తీసుకొచ్చి అభివృద్ధి నిధులు. చేసిన పనుల ఇతర బిల్లులకు సంబంధించి ఆమోదం విషయమై కొన్ని బిల్లుల ఖర్చు ఆమోదాని ప్రశ్నించినట్లు సమాచారం... ఇది ఇలా ఉ ండగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు అభివృద్ధి నిధుల లేమితో కొట్టుమిట్టాడు తున్న నేపథ్యంలో ప్రస్తుతం పురపాలక పరిధిలో నెలకొన్న సమస్యల శాశ్వత పరిష్కారానికి నిధులను అందించలేని జరిగిన పాలకవర్గ సమావేశ తీరును చూస్తే ఇట్టే అర్థమవుతుంది... కనీసం గత బి ఆర్ ఎస్ సర్కార్ పట్టణ పరిధి కింద 46 లక్షల రూపాయలు ప్రతి మాసం నిధులు విడుదల చేశారు. గడచిన రెండున్నర సంవత్సరాలుగా ఈ నిధుల విడుదల ఊసే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటి టాక్స్ నల్ల బిల్లు గృహ నిర్మాణ పర్మిషన్ ట్రైడు లైసెన్స్ అనుమతుల జారీ. మున్సిపల్ అద్దెల ఆదాయం జరిమానాల రూపేనా ప్రస్తుతం మున్సిపాలిటీ సమకూరే ఆదాయంతో నెట్టుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ఖర్చులు జమ ఆమోదం

ఇదిలా ఉండగా తొలి పాలకవర్గ సమావేశంలో సూర్యాపేట మున్సిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.107.30 కోట్ల అంచనా బడ్జెట్‌ను రూపొందించి. చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత అధ్యక్షతన ఆమోదం తెలిపారు. సోమవారం నూతన పాలక మండలి ఏర్పడిన తరువాత తొలి సమావేశం 2025-26 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్ ,2026-27 ముసాయిదా బడ్జెట్ పట్టణంలో రవి మహల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి మాట్లాడుతూ... పట్టణ అభివృద్ధి కోసం ఆదాయ వనరులను పెంపొందించడంతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా సహకరించా లని పిలుపునిచ్చారు. మున్సిపా లిటీ ఆదాయ వనరులను విస్తరించడం ద్వారానే పట్టణ అభివృద్ధి సాధ్యపడుతుందని ఇంటి పన్నుల ద్వారా రూ.1775 లక్షలు, స్టాంపు డ్యూటీ ద్వారా రూ.600 లక్షలు, నాన్-ట్యాక్స్ ఆదాయం (అద్దెలు) ద్వారా రూ.204.50 లక్షలు, పరిశుభ్రత విభాగం ద్వారా రూ.111.50 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా రూ.1568.50 లక్షలు, ఇంజినీరింగ్ విభాగం ద్వారా రూ.330.50 లక్షలు ఆదాయం సమకూ ర్తుందని వివరించారు.అదనంగా డిపాజి ట్లు, రుణాల రూపంలో రూ.110 కోట్లు, నాన్-ప్లాన్ నిధులు రూ.620 లక్షలు, ప్లాన్ నిధులు రూ.5170 లక్షలు, ఇతర నిధులు రూ.240 లక్షలు కలిపి మొత్తం రూ.10730 లక్షల బడ్జెట్ రూపొందించామని స్పష్టం చేశారు. ఖర్చుల కేటాయింపుల సంబంధించి సిబ్బంది వేతనాలకు రూ.1420 లక్షలు,పారిశుద్ధ్య నిర్వహణకు రూ.522 లక్షలు, విద్యుత్ చార్జీలకు రూ.344 లక్షలు, రుణాల చెల్లింపులకు రూ.406 లక్షలు, గ్రీన్ బడ్జెట్‌కు రూ.459 లక్షలు, ఇంజినీరింగ్ విభాగ నిర్వహణకు రూ.445 లక్షలు, సాధారణ పరిపాలనకు రూ.219.20 లక్షలు కేటాయించినట్లు తెలియజేశారు. అదేవిధంగా పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చు కు రూ 7.50 లక్షలు, ప్రజా సౌకర్యాల కోసం రూ.65.73 లక్షలు, అభివృద్ధి పనులకు రూ.445.80 లక్షలు, 1/3 బ్యాలెన్స్ బడ్జెట్‌గా రూ.255.77 లక్షల కేటాయింపు.ఇక డిపాజిట్లు, రుణాలు చెల్లింపు లకు 110 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రానున్న నాన్-ప్లాన్ గ్రాంట్ కింద రూ.620 లక్షలు, ప్లాన్ గ్రాంట్ కింద రూ.2460 లక్షలు, ఇతర నిధుల కింద అభివృద్ధి పనులకు రూ.2950 లక్షలతో మొత్తంగా 10730 లక్షలు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం ఎక్కువగా సిబ్బంది జీతాలు, విద్యుత్ బిల్లు లు, పరిశుభ్రత, నీటి సరఫరా, పండుగలు ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు ఖర్చవుతోందని చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో అదనపు ఆదాయ వనరులను గుర్తించడం అత్యవసరమని సూచించారు. పట్టణాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ఇంటి పన్నులు, నీటి బిల్లులు సమయానికి చెల్లించడం ద్వారా మున్సిపాలిటీకి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అక్రమ నిర్మాణాలను నియంత్రించడం, మున్సిపాలిటీ ఆస్తులను పరిరక్షించడం ద్వారా కూడా ఆదాయం పెంచుకోవచ్చని అన్నారు.



## 18 వ వార్డు సమస్యలు పరిష్కరించండి

అభివృద్ధి నిధులు కేటాంపు విషయమై రాష్ట్రంలోనే నిధులు లేక ప్రభుత్వం కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో పేట మున్సిపాలిటీ వచ్చిన ఆదాయం మౌలిక వసతులకు వినియోగించాలని 18వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా త్రాగునీరు డ్రైనేజీ పారిశుద్ధ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని గతంలో లాగా కమిషనర్ పట్టణంలో ప్రతి వార్డు తిరిగి సమస్యలను గుర్తించాలని. అలాగే పారిశుద్ధ్య ఇతర పనుల సంబంధించి సిబ్బంది పని విధానాన్ని ఎప్పటికప్పుడు వార్డుల వారీగా పరిశీలించాలని కమిషనర్ను కోరారు. 18 వ వార్డులో విజయ కాలనీ వద్ద ఉన్న కాలువలో డ్రైనేజీ నీరు కలుస్తుందని దీంతో ఆ కాల్వ నుండి పంట పొలాలకు డ్రైనేజ్ నీరు చేరుతుందని తెలిపారు అదేవిధంగా నిరుపేదలు ఎక్కువగా నివసించే సుందరయ్య నగర్ కాలనీలో కరెంటు పోల్ మధ్యలోనే వెళు ్తందని. దీంతో కరెంటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రత్యామ్నాయంగా మూడో వైర్ వేయాల్సి అవసరం ఎంతనే ఉంటుందని ఈ పరిస్థితిని వెంటనే పరిశీలించి కమిషనర్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి మూడో వైర్ లైన్ వేయించాలని సభ ముఖంగా తెలియజేశారు.. ఇక అభివృద్ధి నిధుల విషయంలో పాలక ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు విమర్శించుకోకుండా మున్సిపాలిటీ కి... సమకూరే ఆదాయాన్ని మౌలిక వసతుల కల్పనకు వినియోగించుకుందామని హితువు పలికారు.. రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ డెవలప్మెంట్ ప్రత్యేక నిధులు కేటాయింపు 15వ ఆర్థిక సంఘం ... ఎస్ ఎఫ్ సి. నిధులు విడుదల చేస్తే ప్రతి వార్డు అభివృద్ధి చెందాలని కోరుకుందాం అన్నారు.

## నూతన పాలకవర్గానికి అభినందనలు కలెక్టర్

సూర్యాపేట నూతన మున్సిపల్ పాలకవర్గ తొలి సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ అభివృద్ధి మౌలిక వసతుల కల్పన పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి వార్డు అభివృద్ధి పథంలో నడిపించి పుర పట్టణ అభివృద్ధికి. అధికారులకు కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గా నికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఎం.డి. షఫీ ఉల్లా, మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంతరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాలు సిద్ధం

**వేసవిలో పశుగ్రాస కొరత అధిగమించడానికి**

**పశుపోషకులకు మంచి అవకాశం.. డా పి పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్**

కోదాడ, మార్చి 30(మనం న్యూస్): పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాల అందుబాటులో ఉన్నాయి కావున పశుపోషకులు సద్వినియోగం చేసుకోగలరని ప్రాంతీయ వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి పెంటయ్య అన్నారు. అనంతరం డాక్టర్ పి పెంటయ్య మాట్లాడుతూ వేసవి వస్తుందంటేనే పశుపోషకుల గుండెల్లో భయం మొదలవుతుంది. భగ భగ మండే ఎండలతో పోటీగా మండే గడ్డి ధరలకు, గడ్డి కొనలేక, పశువుల్ని బైట తోలి మేపడానికి పచ్చిక లేక, ఎండ తాకిడి ఒక వైపు రోడ్డు ప్రమాదాలు, కరెంట్ తీగలు నీరు నిండిన బావులు ఒక వైపు పశువుల ప్రాణాలు తీయడానికి సిద్ధంగా ఉండడమే భయానికి కారణం. ఇలాంటి విపత్కర పరిస్థితులను అధిగమించడానికి పంట కోయగానే భూమి వనరులు ఉన్న పశు పోషకులు గడ్డి జొన్న పెంచుకొని వేసవిలో గడ్డికొరత అధిగమించడానికి ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను పశువైద్యశాలల్లో పంపిణీకి సిద్ధంగా ఉంచింది అన్నారు. అన్ని కాలాలను తట్టుకొని పెరిగే ఈ గడ్డి జొన్న భూమి ఉన్న రైతులతో పాటు భూమిలేనివారు కౌలు భూమిలో కూడా వేసుకోవచ్చని గడ్డి కొనడం కంటే పెంచిన ఖర్చు చాలా తక్కువని సూచించారు. ప్రత్యేకమైన పశుగ్రాస జొన్న గడ్డి పశువులకు కావలసిన శక్తి పీచు ఇతర మూలకాలు కలిగిన బలమైన పచ్చిమేత అని ఏపాటి కొద్దిగా సౌకర్యాలున్నా రైతులు ఆలస్యం చేయకుండా గడ్డిజొన్న సాగుచేసుకోవాలని అన్నారు. పశువుకి ఆరోగ్యం, పాలదిగుబడి పుష్కలం, రైతుకేమో అదనపు ఆదాయం పశోషకులకేమో ఖర్చు తగ్గి లాభాలను పెంచే పచ్చి పశుగ్రాసాన్ని ప్రతి ఒక్కరూ వేసుకోవాలని సూచించారు. 5 కిలోల ప్యాకింగ్ తో ఉన్న గడ్డి జొన్నలు అసలు ధర కాగా. రూ 435/ కాగా రూ. సబ్సిడీ పోను. రూ 109 /-అందివ్వడం జరిగిందని చెబుతూ గడ్డిజొన్నలకు వచ్చే రైతులు ఆధార్ కార్డు, చరవాణి నెంబరు తీసుకు రావాలని, ఈ వివరాలను అదే రోజు భారత్ పశుదాన్ అప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని, తద్వారా అంతర్జాలం ద్వారా సైతం ఈ వేసవిలో ఎంత గడ్డి అదనంగా పెంచారు ఎన్ని పశువులకు లబ్ధి చేకూరింది అన్న విషయాలు ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది అన్నారు.పశుపోషకుల అవగాహనా కార్యక్రమములో కోదాడ మండల పశువైద్యాధికారి డా బుక్యా మధు, సిబ్బంది రాజు, సాగర్, రాజేష్ వివిధ మండలాల పశుపోషకులు పాల్గొన్నారు.




# గ్రంధాలయానికి టీవీ బహుకరణ

ఆత్మకూర్ ఎస్ . మార్చి 30 మనం న్యూస్ : మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పూలే -అంబేద్కర్ గ్రంధాలయానికి.. సోమవారం కోదాడకు చెందిన శీలం వేణు - సునీత దంపతులు 10వేలరూపాయాల విలువ గల స్మార్ట్ టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా మనం ఫౌండేషన్ అధ్యక్షుడు గంపల కృపాకర్ మాట్లాడుతూ గ్రామలలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే వారు , కోచింగ్ వెళ్ళా లేని వారికీ, గ్రంధాలయం లో ం సాట్ ద్వారా ఆన్లైన్ క్లాస్ సౌకర్యాన్ని కల్పించానున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్ద మనసుతో టీవీ బహుకరించిన శీలం వేణు- సునీత దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రహదారి వినియోగంలో వాహనదారులకు అవగాహన ఉండాలి

**డిఫెన్స్ డ్రైవింగ్ తో నిదానంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగవు**

**తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు**



తుంగతుర్తి : మార్చి 30,( మనం న్యూస్) : ప్రయాణ సమయంలో ప్రతిఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా రాష్ట్ర పోలీసు శాఖ రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది సోమవారం తుంగతుర్తి పోలీసుల అధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక ప్రజలకు, వాహనదారులకు అవగాహన కార్యక్రమశీ ఏర్పాటు చేసి హెల్మెట్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్ వల్ల ప్రమాదం, పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదం అంటూ అవగాహన కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలకు, వాహనదారులకు హెల్మెట్ వినియోగం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ నరసింహారావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని సూచించారు. ద్విచక్ర వాహనంపై కూర్చునే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత హెల్మెట్ వినియోగం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి పౌరుడు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాల పట్ల, సురక్షిత ప్రయాణం పట్ల, రహదారుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రజలకు రోడ్డు నియమాల పట్ల జాగ్రత్తల పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తుందని ప్రజలు వాహనదారులు గమనించాలని కోరారు. వాహనదారులు వాహనాలు నిదానంగా నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రుద్ర క్రాంతి కుమార్ , స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహా**



చౌటుప్పల్, మార్చి 30 (మనం న్యూస్) : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహా తెలిపారు. సోమవారం మండలపరిధిలోని ధర్మోజిగూడెం గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పుంజుకుంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అడుగుజాడల్లో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, వార్డుసభ్యులు సామిడి సంధ్య, అయితరాజు శారదలింగస్వామి, రాచకొండ భార్గవ్, శోభ, గుణగంటి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, మాజీ ఉపసర్పంచ్‌లు బత్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, గ్రామస్తులు ఊదరి లింగయ్య, దాసర్ల లింగయ్య, పగిళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్తు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చౌటుప్పల్, మార్చి 30 (మనం న్యూస్) : విద్యుత్తుశాఖలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జాక్ ఛైర్మన్ ఎస్.విజయ్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ విద్యుత్తు ఆర్టిజన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సోమవారం చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధన కోసం డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్లుగా గుర్తించబడని 136 మంది సొసైటీ ఉద్యోగులను వెంటనే ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్తుశాఖలో పనిచేస్తున్న ప్రయివేట్ బిల్ కలెక్టర్లు, పీసీఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎస్‌పీఎంలలో పనిచేస్తున్న కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు. ఈ ధర్నాకు అన్ని యూనియన్ల నాయకులు మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో కన్వీనర్ పవన్‌కుమార్, యూనియన్ నాయకులు మీర్జా షకిల్ బేగ్, వి.వెంకన్న, జె.వెంకటేశ్వర్లు, బోయ మల్లేశ్, సూర్యనారాయణ, బిక్షపతి, ఎమ్.డి.జహంగీర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ ఆర్టిజన్లు వెంకటేశ్వర్, మహేశ్, వెంకన్న, శ్రీనివాస్, లక్ష్మయ్య, అంజయ్య, ధనుంజయ, దేవేందర్, విజయ్, కృష్ణవేణి, అనిత పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు**

**2026-2027 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం**




భూదాన్ పోచంపల్లి,మార్చి 30(మనం న్యూస్) : భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ లోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో 2026-2027 సంవత్సర మ-ఒసాయిదా బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పురపాలక సంఘముల చట్టం -2019, సెక్షన్ 107 మరియు సెక్షన్ 108 ప్రకారము పురపాలక సంఘం ఆదాయము నుండి జీతాలు, పొరుగు సేవల ఉద్యోగుల జీతాలు, పారిశుద్ధ్య నిర్వహణ, కరెంటు బిల్లులు, రుణ వాయిదాల చెల్లింపులు మరియు 10% నిధులను పురపాలక సంఘం స్వంత ఆదాయ వనరులు నిధుల నుండి హరిత హారం పనులకు కేటాయించడం జరిగినది. అదేవిధముగా పైన తెలిపిన తప్పనిసరి పద్దులకి కేటయింపులు పోను మిగిలిన పురపాలక సంఘ స్వంత నిధుల నుంచి 1/3 వంతు నిధులను పురపాలక సంఘం లో విలీనమైన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలు, మైనారిటీ ప్రజలు నివసించే ప్రాంతాలలో మరియు మురికి వాడల ప్రాంతాలలో మౌళిక వసతుల కల్పనకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం జరిగినది. తదుపరి మిగిలిన పురపాలక సంఘ నిధులను పార్కులు, వైకుంఠ దామాల అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణము, సమీకృత సంతల అభివృద్ధి, జంతు వధ శాలల నిర్మాణం, శాస్త్రీయ పద్ధతిలో డంప్ యార్డుల నిర్వహణ మరియు వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు కేటాయింపులు చేసామన్నారు.వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడం మున్సిపల్ పాలక మండలి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి ,కొండమడుగు ఎల్ల స్వామి ,రావుల జంగయ్య, పెద్దల చక్రపాణి, బాత్క లింగస్వామి ,కర్నాటి వరలక్ష్మి నరసింహ, రాపోలు కావ్య వేణు, దేవరాయ కుమార్, జినుకల లావణ్య యాదగిరి, కుడికాల అఖిల బలరాం ,సూరపల్లి రాధిక రమేష్,మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావును సన్మానించిన గొల్ల కురుమ సంఘం నాయకులు

బీబీనగర్: మార్చి30, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివ, సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావుని యాదాద్రి జిల్లా గొల్ల కురుమ సంఘం నాయకులు సోమవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గొల్ల కురుమల బతుకుల గురించి అసెంబ్లీలో ప్రస్తావన చేసి వారి అభివృద్ధి ధ్యేయంగా నిలబడిన వ్యక్తి హరీష్ రావు అని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ కనీసం గొల్ల కురుమలకు సంబంధించిన నట్టల నివారణ మందులు, నాలుగు నెలలకు ఒకసారి గొర్రె పిల్లలకు వేయవలసిన సాధారణ మందులు కూడా అందించలేక పోతుందని ఎద్దేవా చేశారు. గతంలో గాంధీభవన్ లో గొర్రెలతో దాడి చేస్తే ఒక్కసారి నట్టల నివారణ మందు అందజేసి చేతులు దులుపుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మా సమస్యలపై హరీష్ రావు కాంగ్రెస్ సర్కార్ ను నిలదీయడం అభినందించాల్సిన విషయమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్, యాదాద్రి భువనగిరి జిల్లా గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి సోమ్ రమేష్ కురుమ, ఉపాధ్యక్షులు జల్లి నరసింహ కురుమ పాల్గొన్నారు.

# చిలుకూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



చిలుకూరు, మార్చి 30(మనం న్యూస్): కోదాడ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ కే రామారావు అధ్యక్షతన చిలుకూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఏర్పాటు మీటింగ్ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా డిసిప్లిన్ కమిటీ చైర్మన్ రెవరెండ్ డా,, యెషయా వర్తమానం అందించారు. కోర్ కమిటీ చైర్మన్ రెవరెండ్ డా, శ్రావణ్ కుమార్, వర్కింగ్ చైర్మన్ రెవరెండ్ డా, శ్రీనివాస్ గౌడ్, కోర్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గుడిబండ ఏషియా, ఎలక్షన్ కమిటీ సభ్యులు ఎన్నిక నిర్వహించి, ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల ఈ అధ్యక్షులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. చిలుకూరు మండల అధ్యక్షుడు పాస్టర్ రమేష్, అనంతగిరి మండల అధ్యక్షులు పాస్టర్ రాజేష్, కోదాద మండల అధ్యక్షులు షేక్ కార్నేలి బాబు, కోదాడ టౌన్ అధ్యక్షులు పాస్టర్ సైమన్, పాస్టర్ పాల్ చారి, నడిగూడెం మండల అధ్యక్షులు ఏసురత్నం హాజరయ్యారు. చిలుకూరు మండల పాస్టర్స్ నూతన కమిటీ సభ్యులు. గౌరవ అధ్యక్షులు పాస్టర్ రవితేజ, అధ్యక్షులు పాస్టర్ ఏ అబ్రహం, వర్కింగ్ ప్రెసిడెంట్పా స్టర్ వి పరమ జ్యోతి, సెక్రెటరీపాస్టర్ సంతోష్ పాల్, ట్రెజరర్ పాస్టర్ వై ఇస్మాయిల్, చీఫ్ కోఆర్డినేటర్ పాస్టర్.ఆర్ జాషువా, ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాస్టర్ హనాక్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాస్టర్ యేసు బాబు, ప్రేమ విందుతో ఈ కార్యక్రమం ముగిసింది.



## పౌర హక్కులపై ప్రజలకు అవగాహన

పెన్ పహాడ్ మార్చి 30(మనం న్యూస్):మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో గ్రామ ప్రజలకు పౌర హక్కులు,విధులు, బాధ్యతలపై ఎస్సై కస్తాల గోపికృష్ణ సోమవారం అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తనకు కలిగిన హక్కులను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వాటిని చట్టబద్ధంగా వినియోగించడం అంతే అవసరమని మూఢనమ్మకాలను రూపుమాపాలని రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించిందని, వాటిని కాపాడుకోవడం కూడా ప్రజల బాధ్యతని తెలిపారు సమాజంలో శాంతి, సమానత్వం, న్యాయం నెలకొనాలంటే ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవించాలని, హక్కులను దుర్వినియోగం చేయకుండా బాధ్యతతో ప్రవర్తించాలని సూచించారు మహిళలపై ఎలాంటి అరాచకాలకు పాల్పడవద్దని అలాంటి సంఘటనలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లపట్ల సైదమ్మ లింగయ్య, ఆర్ ఐ రంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జానీ, గ్రామ-స్థులు, యువకులు, మహిళలు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ రైట్స్ డే సందర్భంగా అవగాహన



కోదాడ, మార్చి 30(మనం న్యూస్): మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా కాపుగల్లు గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు గౌడ్, రిపబ్లిక్ అండ్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా బోసు బాబు ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ రైట్స్ డే సందర్భంగా గ్రామంలో కుల వివక్షకు ఎవరైనా ఇబ్బంది పడుతున్నారా అలాంటి ఏదైనా ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అవగాహన కల్పించారు. అనంతరం రిపబ్లిక్ అండ్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా బోసు బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని కొని యాడారు. ఢిల్లీ (ముంబాయి)లో జరగబోయే అంబేద్కర్ ఉత్సవాలను అంబే ద్కర్ అభిమానులు ప్రజలు తిలకించాలని పిలుపునిచ్చారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ జగదీష్, పంచాయతీ సెక్రటరీ వెంకట్ నారాయణ, జిపిఓ నాగుల్ మీరా, స్థానిక నాయకులు ఓర్సు గోపి, గుడిపైన శ్రీనివాసరావు, గణపవరపు శ్రీనివాసరావు, చారి, బాబురావు, మహేష్ పాల్గొన్నారు.



## పౌర హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

చిలుకూరు మార్చి30(మనం న్యూస్): చిలుకూరు మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా జెజెఆర్ నగర్ కాలనీలో రెవెన్యూ అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామ ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్వేత మాట్లాడుతూ ప్రజలందరూ హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.ప్రస్తుత సమాజంలో ప్రతి పౌరునికి గల హక్కులను తెలుసుకోవాలని,ప్రతి ఒక్కరూ హక్కులపై, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ శ్వేత, కార్యదర్శి షరీఫ్, జీపీవో కవిత,13వ వార్డ్ సభ్యులు స్వప్న, 14వ వార్డ్ సభ్యులు సతీష్, మాజీ వార్డ్ సభ్యులు సిద్దెల పిచ్చయ్య, గజ్జి ఉపేందర్, బొోఇళ్ల శోభన్, కందాల లచయ్య, కందుకూరి నాగేశ్వరరావు,కాంపాటి హుస్సేన్ పాల్గొన్నారు.

# దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు నష్టం చేస్తే చూస్తూ ఊరుకోం




సంస్థాన్ నారాయణపురం, మార్చ్ 30, మనం న్యూస్: దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించడంలో నష్టం చేస్తే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాచకొండ రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటే సత్యం తో పాటు రిటైర్డ్ ఇంజనీరింగ్ ఇంద్రసేనారెడ్డి హాజరై మాట్లాడారు. మునుగోడు దేవరకొండ ప్రాంతాలలో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతానికి సాగునీరు అందించేందుకు సిపిఐ పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ఎస్ ఎల్ బి సి డిండి లిఫ్టు కోసం సిపిఐ పోరాటంతోనే ముందడుగు పడిందన్నారు. ఎస్ఎల్బీసీ డిండి లిఫ్ట్ పనులను పూర్తి చేసేందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గాలలో సాగునీరు అందించేందుకు ట్రాక్టర్లతో సాగునీరు అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని నల్గొండ జిల్లా ఫ్లోరైడ్, ఫార్మా కాలుష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏడాదిన్నర కాలంలోనే కెసిఆర్ కాళేశ్వరాన్ని పూర్తి చేశారని రెండు దశాబ్దాలు దాటిన ఎస్ఎల్బీసీ పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో డిండికి నీరు వచ్చే ప్రణాళిక లేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంతమేర సమీక్ష జరిపిన ఏదుల నుండి నీటిని తీసుకువచ్చేలాగా ప్రణాళిక సిద్ధం చేశారని కానీ డిండికి 440 మీటర్ల ఎత్తు నిర్ణయించడం అన్యాయమని ఇది ప్రభుత్వ కుట్ర అని ఆయన విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లాకు సాగునీరు అందించేందుకు 436 మీటర్లు నిర్ణయించి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గంకు నీరు అందించే డిండి ప్రాజెక్టుకు 440 మీటర్లు ఎత్తు నిర్ణయించడం సరికాదన్నారు. ఇది దేవరకొండ, మునుగోడు నియోజకవర్గం అన్యాయం చేసేలా ఈ ప్రణాళిక ఉందని దీనిని నియోజకవర్గ ప్రజలు క్షమించరని అన్నారు. రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటుచేసి శివన్న గూడెం నుండి లిఫ్ట్ ద్వారా నీటిని తరలించి మండలాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. రాచకొండ ప్రాంతంలో రిజర్వాయర్ ను ఏర్పాటు చేసి చౌటుప్పల్, నారాయణపురం తోపాటు పలు మండలాలకు సాగునీరు అందించవచ్చు అని సూచించారు. ఇందుకోసం ఇప్పటికే మూడు ప్రాంతాలలో 10 టీఎంసీల నీటి విలువ సామర్థ్యంతో డి నాగారం, దండు మైలారం, ఆరుట్ల ప్రాంతాలలో రిజర్వాయర్ ఏర్పాటుకు ప్రణాళికను తయారు చేశారని ప్రభుత్వం ముందుకు వస్తే సహకరించనున్నట్లు తెలిపారు. రాచకొండ రిజర్వాయర్ ఏర్పాటుకు ప్రజలందరూ స్వచ్ఛందంగా పోరాటం చేసి సాధించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బచనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, కురుమిద్ద శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.






## తుంగతుర్తి మండల సర్పంచ్ ల ఫోరం గౌరవ అధ్యక్షునిగా కుంచాల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడిగా బీకోజి

తుంగతుర్తి : మార్చ్ 30,(మనం న్యూస్) : తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్పంచుల ఫోరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా అన్నారం సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడుగా బాపన్ బావితండ సర్పంచ్ సభావాత్ బికోజి, ఉపాధ్యక్షుడిగా సంగెం సర్పంచ్ కలకోట్ల మల్లేష్, తుంగతుర్తి సర్పంచ్ కార్యదర్శిగా మలేపాక సాయిబాబా, ప్రధాన కార్యదర్శిగా కరివిరాల సర్పంచ్ మోర సంధ్య , కోశాధికారిగా రమేష్ ను ఎనుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు బికోజి మాట్లాడుతూ... సర్పంచుల సమస్యల కోసం కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులను వివిధ గ్రామాల సర్పంచులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శేష్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు

చిలుకూరు మార్చి 30(మనం న్యూస్): చిలుకూరు మండల కేంద్రంలోని జె జె ఆర్ నగర్ కాలనీలోనీ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రెవెన్యూ ఆర్ఐ శ్వేత, పంచాయతీ కార్యదర్శి షరీఫ్, జీపివో కవిత,13వ వార్డ్ సభ్యులు స్వప్న,14 వార్డ్ సభ్యులు సతీష్ పరిశీలించినారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులను ఈ సందర్భంగా వారు ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు.

# విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ ఫోకస్ ప్రారంభం

**ప్రారంభించిన ఎస్ ఆర్ జోనల్ ఇన్చార్జ్ దోనాల శ్రీనివాస్ రెడ్డి**

**వేల సంఖ్యలో హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు**



నల్గొండ– మార్చ్ 30 ( మనం న్యూస్) : ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ కరికులం తో ఫోకస్ బ్రాంచ్ నల్గొండ పట్టణంలోని రామగిరి పద్మజ్యోతి కాంప్లెక్స్ లో ఆదివారం విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ ఫోకస్ బ్రాంచ్ ని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్ఆర్ జోనల్ ఇన్చార్జ్ దోనాల శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభానికి నల్గొండ పట్టణంతో పాటు జిల్లాలో నలుమూలల నుండి వేల సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు . ఈ సందర్భంగావిద్యార్థులు మరియు తల్లిదండ్రులు కు ఏర్పాటు చేసిన సమావేశం లో ఎస్ ఆర్ జోనల్ ఇంచార్జ్ ధోనాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో విద్యావ్యవస్థ బలోపేతం లో భాగంగా ప్రతి విద్యార్థి నాయకత్వం మరియు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి అవసరమైన అన్ని విధానాలను విద్యార్థులకు సమకూర్చి విలువల తో కూడిన విద్యా అందిచడం ఫోకస్ బ్యాచ్ ముఖ్య ఉద్దేశమని, భవిష్యత్తు లో ఉన్న విద్యా వ్యవస్థ పోటీని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు నూతనంగా మన నల్లగొండలో ఫోకస్ విద్యా సంస్థను ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించడం తో పాటు విద్యార్థులలో మేధాశక్తిని మెరుగుపరిచేందుకు ఫోకస్ కరిక్యులం బోధన ఎంతో అవసరం ఉంటుందని తెలిపారు. నల్గొండ పట్టణంలో మొట్టమొదటగా జేఈఈ, మెయిన్స్, అడ్వాన్స్, మరియు నీట్ పరీక్ష లలో వున్నత్ స్థాయిలో శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షలలో నల్గొండ విద్యార్థులని ముందు వరుసలో నిలబెట్టే విధంగా ఎస్ ఆర్ కరికులం విజ్ఞాన్ జ్యోతి ఫోకస్ హై స్కూల్ ఉంటుందని ఎస్ ఆర్ ఇన్చార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మెన్. ఎనగందుల వరదారెడ్డి , డైరెక్టర్ సంతోష్ రెడ్డి సీ ఈ ఓ సురేందర్ రెడ్డి లు నల్గొండలో నూతన ఫోకస్ బ్రాంచ్ హై స్కూల్ ఏర్పాటు కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మజ్యోతి కాంప్లెక్స్ చైర్మన్ మీరిలా యాదగిరి తో పాటు ఎస్ ఆర్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. ఎస్ ఆర్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్స్ , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.ఎస్ ఆర్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# జ్ఞానం శక్తి అయితే, లైబ్రేరియన్లు ఎందుకు నిర్లక్ష్యం చేయబడ్డారు?

## లైబ్రేరియన్లు నిశ్శబ్ద ప్రభావం...

### కనిపించని యోధులు

### ఆధునిక లైబ్రేరియన్ కు కొత్త సవాళ్లు



నలగొండ –మార్చి 30( మనం న్యూస్) : గ్రంథాలయాలు జ్ఞానానికి వెన్నెముక. అవి చరిత్రను సంరక్షిస్తాయి, సమాచారానికి ప్రాప్యతను కల్పిస్తాయి మరియు నేర్చుకోవడానికి, అభివృద్ధి చెందడానికి, ఆవిష్కరణలు చేయడానికి ప్రజలకు సాధనాలను అందిస్తాయి. కానీ ఈ సంస్థల గుండె వద్ద ఉన్న నిపుణులు, గ్రంథపాలకులు (లైబ్రేరియన్లు), సమాచార సంపన్న సమాజాలను రూపొందించడంలో వారు పోషించే కీలక పాత్ర ఉన్నప్పటికీ, తరచుగా నిర్లక్ష్యం చేయబడుతున్నారు, తక్కువ అంచనా వేయబడుతున్నారు. “జ్ఞానమే సర్వస్వం” అని చెప్పుకునే మన సమాజం, ఆ జ్ఞానాన్ని అందించే గ్రంథపాలకులను మాత్రం ఎందుకు మరచిపోతుంది?

### లైబ్రేరియన్ల నిశ్శబ్ద ప్రభావం: కనిపించని యోధులు

గ్రంథపాలకులు పుస్తకాలను నిర్వహించడం లేదా రికార్డులను భద్రపరచడం మాత్రమే చేయరు. వారు విద్యార్థులను పరిశోధనలో మార్గనిర్దేశం చేస్తారు. సంక్లిష్ట సమాచార వ్యవస్థలను నావిగేట్ చేయడంలో కమ్యూనిటీలకు సహాయపడతారు, అక్షరాస్యత మరియు విమర్శనాత్మక ఆలోచనను పెంపొందిస్తారు. నేటి డిజిటల్ యుగంలో వారి పాత్ర మరింత కీలకంగా మారింది.

### లైబ్రేరియన్లు విద్యా భాగస్వాములు”అని ఎన్సీఈఆర్టీ

జర్నల్‌లో ప్రచురితమైన ఒక వ్యాసం వివరిస్తుంది. వారు సమాచార మరియు డిజిటల్ అక్షరాస్యతను బోధిస్తారు, విచారణ–ఆధారిత అభ్యాసాన్ని ప్రోత్సహిస్తారు, బోధన మరియు అభ్యాసం కోసం సాంకేతికతను ఉపయోగించడంలో సహాయపడతారు, చదివే అలవాటును మరియు జీవితకాల అభ్యాసాన్ని పెంపొందిస్తారు. పాఠ్యాంశాల అభివృద్ధిలో వారు కళాశాల నిర్వాహకులు మరియు అధ్యాపకులతో సహకరిస్తారు. ప్రతి విజయవంతమైన విద్యార్థి, పరిశోధకుడు లేదా ప్రొఫెషనల్ తమ సాధనలో కొంత భాగాన్ని గ్రంథపాలకుల మార్గదర్శకత్వానికి రుణపడి ఉంటారు. కానీ వారి సహకారాలు తరచుగా కనిపించవు. “జ్ఞానాన్ని పొందడం ఒక కళ, దానిని అందించడం మరో కళ”లిలి – ఈ రెండో కళను ప్రదర్శించేవారే గ్రంథపాలకులు, కానీ వారి కళకు సరైన గుర్తింపు దొరకడం లేదు. “జ్ఞానానికి విలువ లేని సమాజంలో, జ్ఞాన సంరక్షకులకు విలువ ఉండదు” అనే నానుడి ఇక్కడ నిజమవుతుంది.

లైబ్రేరియన్లు పుస్తకాలు అభ్యాసం పట్ల ప్రేమతో పనిచేస్తారని ఒక సాధారణ కథనం ఉంది. అభిరుచి ప్రశంసనీయమే అయినప్పటికీ, అధ్యాపకులతో సమానంగా జీతం ఉన్నప్పటికీ అధికారిక హోదా మాత్రం కరువైంది. ఇప్పటికీ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో గ్రంథ పాలకులను లైబ్రేరియన్లు గానే పరిగణిస్తున్నారు. కానీ, అధ్యాపకులతో సమానంగా అర్హత ఉన్నప్పటికీ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా ఇప్పటికీ గ్రంథ పాలకులకు అధికారిక హోదా ఉన్నత విద్యాశాఖ ఇంతవరకు ఇవ్వలేదు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఇంకా కూడా కొంతమంది ప్రిన్సిపాల్సు గ్రంథ పాలకులను నాన్ టీచింగ్ సిబ్బందితో సమానంగా చూస్తున్నారు. దేశంలోని అన్ని ఇతర రాష్ట్రాలలో గ్రంథపాలకులను టీచింగ్ సిబ్బంది అనే కాకుండా, అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా అధికారిక హోదా ఉంది.

### ఆధునిక లైబ్రేరియన్లు: ఏ ఐ యుగంలో కొత్త సవాళ్లు

సాంకేతికత మారవచ్చు, కానీ మానవ మార్గదర్శకత్వం యొక్క అవసరం ఎప్పటికీ మారదు – ఈ మాటను ఏ ఐ యుగంలో లైబ్రేరియన్లు నిరూపిస్తున్నారు. వారు ఇప్పుడు డిజిటల్ రిసోర్స్‌ల నిర్వాహకులు, డేటా అనలిస్టులు, ఇన్ఫర్మేషన్ ఆర్కిటెక్ట్‌లుగా మారుతున్నారు. వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్యా సంస్థల బలోపేతం, ఉన్నత విద్య అంతర్జాతీయీకరణ, విద్యార్థులకు నిర్దిష్ట నైపుణ్యాలు మరియు విలువలు, పరిశోధకులు మరియు ఉపాధ్యాయులకు ప్రేరణ, ఉన్నత విద్యలో సమానత్వం మరియు సమగ్రత వంటి 21వ శతాబ్దపు సవాళ్లను లైబ్రరీలు సమర్థవంతంగా ఎదుర్కోగలవు .

### చర్య లేకుండా గౌరవం: ఖాళీ ప్రశంసల విషాదం

లైబ్రేరియన్లను ప్రత్యేక కార్యక్రమాల సమయంలో గుర్తించవచ్చు, ప్రసంగాలలో ప్రస్తావించవచ్చు, మీడియాలో ప్రశంసించవచ్చు. కానీ ఈ సంజ్ఞలు వారి పని పరిస్థితులను లేదా వృత్తిపరమైన స్థితిని మెరుగుపరచడంలో పెద్దగా సహాయపడవు. ఆచరణాత్మక మద్దతు లేకుండా గుర్తింపు, శిక్షణ అవకాశాలు, కెరీర్ వృద్ధి – ఖాళీగా ఉంటుంది మరియు వారి నిజమైన విలువను ప్రతిబింబించడంలో విఫలమవుతుంది.

### ముందుకు సాగే దారి: పరిష్కార మార్గాలు

లైబ్రేరియన్ల సమస్యలకు పరిష్కారాలు అనేకం ఉన్నాయి, కానీ వాటిని అమలు చేయడానికి రాజకీయ సంకల్పం అవసరం. జ్ఞానం నిజంగా శక్తి అయితే, లైబ్రేరియన్లు అదృశ్యంగా ఉండకూడదు. వారిని గౌరవించాలి, సాధికారత కల్పించాలి, అభ్యాసం మరియు మేధో వృద్ధికి రూపశిల్పులుగా జరుపుకోవాలి. లి”ఒక సమాజం యొక్క నాగరికతను దాని లైబ్రరీలు మరియు లైబ్రేరియన్ల పట్ల చూపించే గౌరవంతో కొలవవచ్చు” – ఈ మాటను మనం ఎప్పటికీ మరచిపోకూడదు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసే గ్రంథపాలకులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అధికార హోదా ఇవ్వాలని కోరుతున్నారు. లైబ్రేరియన్ల పట్ల మన నిర్లక్ష్యం, మన స్వంత భవిష్యత్తు పట్ల మనం చూపించే నిర్లక్ష్యం. ఎందుకంటే వారు లేని సమాజం, గతం లేని వ్యక్తి లాంటిది – దారి తెలియని అంధకారంలో సంచరించేవాడు. ఆ అంధకారం నుండి బయటపడాలంటే, జ్ఞాన సంరక్షకులకు న్యాయం చేయాల్సిందే.

– డాక్టర్ సుంకరి రాజారామ్
సెల్: 7799910222.





# గవర్నర్ ని కలిసిన జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి

నల్గొండ– మార్చ్ 30 ( మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన శివ్ ప్రతాప్ శుక్లా ని లోక్ భవన్ లో సోమవారం జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,బొకే తో సత్కరించారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాలో చేపడుతున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు కోవిడ్ లో చేసిన సేవలు యూత్ వాలంటీర్స్ సేవలను బ్లడ్ క్యాంప్స్ మహాప్రస్థానం వెహికల్ పేదలకు తక్కువ ధరలోనే జనరిక్ మందులు తదితర సేవల గురించి గవర్నర్ కి వివరించినట్లు చైర్మన్ తెలిపారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన ఆదివాసులు (ట్రైబల్ ఏరియా) ఉన్నటువంటి దేవరకొండ డివిజన్ ని పర్యటించవలసిందిగా ఆహ్వానించడం జరిగిందన్నారు. గవర్నర్ స్పందిస్తూ తప్పకుండా దేవరకొండ ప్రాంతాన్ని పర్యటిస్తానని జిల్లా రెడ్ క్రాస్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని త్వరలోనే జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని సందర్శిస్తానని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న యూత్ వాలంటీర్స్ సేవలను ఉపయోగించుకోవాలని పలు సూచనలు సలహాలు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



# బుర్రి బాలచందర్ గౌడ్‌కు నంది పురస్కారం

## పాల్గొన్న చలనచిత్ర నటులు సూర్య శ్రీనివాస్, దైవాజ్ఞ శర్మ

బీబీనగర్: మార్చి30, (మనం న్యూస్) : కళా నిలయం కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కార వేడుకలలో భాగంగా మండలంలోని పడమటి సోమారం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త డా. బుర్రి బాలచందర్ గౌడ్ నంది అవార్డును అందుకున్నారు. కళా నిలయం కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉగాది, శ్రీరామనవమి వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్, అబిడ్స్‌లో నిర్వహించిన వేడుకలలో సామాజిక కార్యకర్తల సేవలను గుర్తించి అవార్డులను ప్రదానం చేశారు. బాలచందర్ గౌడ్ సామాజిక సేవలతో పాటు రక్తదానం కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్నందుకు గాను ఈ నంది అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం చలనచిత్ర నటుడు సూర్య శ్రీనివాస్, దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా డా. బుర్రి బాలచందర్ గౌడ్ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు పాల్గొని డా. బుర్రి బాలచందర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# గజలాపురం లో నూతన పాలకవర్గం జీపీ కార్మికునిపై వేధింపులు ఆపాలి

**సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్**




నల్లగొండ- మార్చి 30 (మనం న్యూస్) : మాడుగులపల్లి మండలంలోని గజలాపురం గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్ గా కుక్కముడి వెంకటయ్య గత ఏడు సంవత్సరాలుగా పనిచేయడం జరుగుతున్నది అతనిపై ఎలాంటి రిమార్కు లేకపోయినా నూతనంగా వచ్చిన పాలకవర్గం ముఖ్యంగా ఒక వార్డు మెంబర్ అయిన కార్తిక్ వ్యక్తిగత కారణాల వలన మరియు ఉపసర్పంచ్ సంవత్సరం క్రితం అతన్ని ఏదో అన్నాడు అనే ద్వేషం మనసులో పెట్టుకొని ఇప్పుడు పాలకవర్గంగా వచ్చినటువంటి వీరిద్దరూ ఎలాంటి కారణం లేకుండా అతన్ని తొలగించుటమే ధ్యేయంగా పెట్టుకొని పంచాయతీ కార్యదర్శిని సైతం బెదిరించి అతని పేరు తొలగించటానికి అతన్ని విధుల నుంచి నిష్క్రమించడానికి ఈరోజు గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది . కానీ గ్రామంలోని ప్రజలందరూ వెంకటయ్య వర్కర్ గా పనిచేయడానికి గతంలో పనిచేసిన విధానానికి అతనికి సపోర్టుగా నిలబడటం జరిగింది .కాబట్టి పై అధికారులు ఆలోచించి నూతన పాలకవర్గం తీసుకున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉన్నదని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొండేటి నరసింహ ఇరుగు యాదమ్మ ఆఫీస్ బేరర్స్ కొలగోట్ల రాజశేఖర్ రెడ్డి వెంకన్న రవి గణేష్ వీరితోపాటు గ్రామ ప్రజలు ఇందిరా ధనలక్ష్మి నాగరాజు కృష్ణయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాం

**మున్సిపల్ చైర్మన్: కుమార్ గౌడ్**



గుమ్మడిదల ( మనం న్యూస్ ) మార్చి 30: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం నాడు 11, 12 వార్డులలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ విస్తృతంగా పర్యటించారు. వివిధ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన కాలనీవాసులతో నేరుగా మాట్లాడి తాగునీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలను డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన అపరిశుభ్రంగా ఉన్న కాలువలను ఆయన పరిశీలించారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని డ్రైనేజీ మంచినీటి వ్యవస్థ మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అందరమూ ఐకమత్యంగా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు, అధికారులతో సమన్వయం చేసి పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సత్యనారాయణ, కాలనీవాసులు, సి కె జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా వివాదం

**ఎంపీవోపై తీవ్ర ఆరోపణలు**



సంగారెడ్డి మార్చ్ 30 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా కంది మండలం బేగంపేట్ గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం తీవ్ర వివాదంగా మారింది. గ్రామ సర్పంచ్ జంగారి ఉమా సాయిగౌడ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ, వాటర్ ట్యాంక్ సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. సర్పంచ్ వివరాల ప్రకారం, గ్రామానికి కీలకమైన వాటర్ ట్యాంక్ ప్రభుత్వ భూమిలో ఉండగా, దాని పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని కొందరు వ్యక్తులు సెక్రటరీ సంతకాలను ఫోర్జరీ చేసి డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసుకుని ఇంటి నిర్మాణం ప్రారంభించారు. ఈ విషయంపై 14-02-2022న గ్రామ పంచాయతీ తీర్మానం చేయడంతో పాటు, 2023 నుంచి పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని తెలిపారు. 02-03-2026న ఇచ్చిన ఫిర్యాదుపై విచారణకు ఆదేశాలు జారీ కావడంతో ఎంపీవో స్థలాన్ని పరిశీలించి అక్రమం జరిగినట్లు గుర్తించినప్పటికీ, రాజకీయ ఒత్తిళ్లకు లోనై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని సర్పంచ్ ఆరోపించారు. నిజ నిజాలు వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎంపీవో అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని కూడా తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రస్తుతం కూడా నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫోర్జరీ ద్వారా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేసి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని సర్పంచ్ జంగారి ఉమా సాయిగౌడ్ జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.



# గుమ్మడిదల వైస్ చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులు

గుమ్మడిదల ( మనం న్యూస్) మార్చి 30: ప్రముఖ పారిశ్రామికవేత్త సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సతీమణి గుమ్మడిదల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సంధ్యా గోవర్ధన్ రెడ్డికి అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథ, కౌన్సిలర్లు మురళి, కిషన్, సంజీవరెడ్డి, రాజశేఖర్, చక్రపాణి, విజయలక్ష్మి, జైపాల్ రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాము

**గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ : కుమార్ గౌడ్**

నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అన్నారు సోమవారం నాడు గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం 5 వ వార్డులో వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి మరియు కమిషనర్ దశరథ తో కలిసి నీటి బోర్ పనులకు శంకుస్థాపన చేశారు వేసవిలో నీటిని అందరూ పొదుపుగా వాడుకోవాలని నీటిని వృధా చేయవద్దని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్

గుమ్మడిదల ( మనం న్యూస్ ) మార్చి 30: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి 21వ వార్డులో సిసి రోడ్డు పనులకు ఆయన సోమవారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేయంగా పనిచేస్తున్నామని అభివృద్ధి కొరకై పాలకవర్గమంతా కలిసి అహర్నిశలు శ్రమిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, దశరథ, వార్డ్ కౌన్సిలర్లు రాజశేఖర్, కుమార్ గౌడ్, విజయలక్ష్మి, జైపాల్ రెడ్డి, నాయకులు హుస్సేన్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.